విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

శుక్రవారం 26, ఏప్రిల్ - 2024 4 పేజీలు

27న చంద్రబాబు పర్యటన..ఏర్పాట్లను పర్యవేక్షించిన నేతలు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శనివారం బుచ్చిరెడ్డిపాలెంకు రానున్నారు. నేపథ్యంలో సభావేదికతో పాటు బుచ్చి పట్ట్టణంలో ఏర్పాట్లను నేతలు పరిశీలించారు. ఈ కార్య క్రమంలో నెల్లూరు నగర కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, కలికిశ్రీధరరెడ్డి, సూరాశ్రీని వాసులురెడ్డి, ఎర్రంరెడ్డి గోవర్ధన్ రెడ్డి, జొన్న వాడ దేవస్థానం మాజీ చైర్మన్ సుబ్రమణ్యం నాయుడు, శివరామకృష్ణరెడ్డి, మండల అధ్యక్షులు హరికృష్ణ , టౌన్ అధ్యక్షులు శేషయ్య తదితరులు పర్యవేక్షించారు. చంద్ర బాబు నాయుడు పర్యటనకు సంబంధించిన రూట్ మ్యాప్, విజయవంత మయ్యేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలనుచర్చించారు.

మే 2 నుండి 8 వరకు

ఓటర్ స్లిప్పులు పంపిణీ : కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : మే2 నుండి8వ తేదీ వరకు ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్పులు పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్ అధికారులకు సూచించారు. అయన ఎన్నికల కమాండ్ కంట్రోల్ సెంటర్లో నోడల్ అధికారులతో, సాయంత్రం ఆర్ఓలు, నోడల్ అధికారులతో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్పులను ఓటర్లందరికి అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ అంశాన్ని అభ్యర్థులకు కూడా తెలియ జేయాలని తెలిపారు. చెక్ పోస్ట్‌లో వద్ద నిరంతర నిఘా వుంచి తనిఖీలు చేసి అక్రమంగా తరలిస్తున్న మద్యం, నగదు సీజ్ చేయాలన్నారు. చెక్‌పోస్ట్‌లో వద్ద తనిఖీలు పటిష్టంగా జరుగుతున్నాయో లేదో కంట్రోల్సెంటర్నుండి పరిశీలించాలన్నారు.ఎఫ్ఎస్టిఎస్ ఎస్టి టీములు, పటిస్తంగా తనిఖీలు చేయాలన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలన్నారు,ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం 85 సంవత్సరాల నిండిన వృద్ధులకు 40% పైగా వైకల్యం కలిగిన దివ్యాంగుల కోసం పోలింగ్ కేంద్రాల వద్ద ఒక ఆటో ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. కేవలం పైన తెలిపిన వృద్ధులను, అంగ వైకల్యం కలవారిని మాత్రమే ఆటోలో ఎక్కించాలన్నారు. మిగిలిన వాళ్ళకి అనుమతి లేదు అన్నారు. ఎన్నికల విధులలో వున్న వారు 26 వ తేదీ లోగా ఫామ్12 అంద జేయాలనిమే 5,6,7 తేదీలలో ఉదయం7 గంటల నుండి సాయంత్రం వారి నియోజక వర్గాలలో,ఇతర జిల్లాల్లో ఓటు వున్న ఉద్యోగులు జిల్లా ప్రధాన కేంద్రంలో ఓటు హక్కువినియోగించు కోవచ్చన్నారు.ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ సంజనా సింహ, డిఆర్ఓ లవన్న, నోడల్ అధికారులు బాపిరెడ్డిపద్మావతి, వెంకట్రావు పాల్గొన్నారు.

మళ్లీ అధికారం వైసిపిదే : మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ధీమా

బత్తాయి మాలతో సత్కరించిన కొమ్మలపూడి సర్పంచ్
ముద్దుమూడి, చెరుకుముడి గ్రామాల్లో కాకాణికి నిరాజనం

విశాలాంధ్ర -మనుబోలు : మళ్లీ అధికారం వైకాపా దేనని వ్యవసాయ శాఖ మంత్రి కాకాని స్పష్టం చేశారు. గురువారం మనుబోలు మండలం గురివిందపూడి, కొమ్మలపూడి, ముద్దుమూడి, చెరుకుమూడి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు, ఆయా గ్రామాల నాయకులు మన్నెమాల సుధీర్ రెడ్డి, శ్రీహరి రెడ్డి ఆధ్వర్యంలో కొమ్మలపూడి సర్పంచ్ బందెల వేణుగోపాల్, ఆధ్వర్యంలో కాకానీకు బానసంచ మేళ తాళాలు గజమాల పూల వర్షంతో అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కాకాని మాట్లాడుతూ పొదలకూరులో చంద్ర బాబు నాయుడు ముఖ్యమంత్రిగా చంద్రబాబు మంత్రిగా సోమిరెడ్డి ఏమి అభివృద్ధి చేశారు చెప్పలేక పోయారని విమర్శించారు. సోమిరెడ్డి కు ఎన్నికలప్పుడే ప్రజలు కనిపిస్తారని విమర్శించారు. చంద్ర బాబుకు కానీ సోమిరెడ్డి కానీ ఫలానా అభివృద్ధి చేశామని చెప్పుకునే పరిస్థితి లేదని విమర్శించారు. తాను సర్వేపల్లి నియోజకవర్గంలో జానెడు మట్టి రోడ్డు లేకుండా చేశానని గర్వంగా చెబుతున్నామన్నారు. కరోనా కష్ట కాలంలో నియోజకవర్గ ప్రజలకు రైతన్న కానుక అందజేశాం అన్నారు. ఎన్నికల కమిషన్‌కు చెప్పి వృద్ధుల పెన్షన్లను నిలిపేసిన ఘనత చంద్రబాబు దేనని ఎద్దేవా చేశారు. చంద్ర బాబు నాయుడు 600 హామీలు ఇచ్చి ఆరు హామీలు కూడా నెరవేర్చలేదని విమర్శించారు. సోమిరెడ్డి నాలుగు సార్లు ఓడిపోయారు ఈసారి గెలిపించండి అని అడుగుతున్నారని ఎద్దేవా చేశారు.తాను వ్యవసాయ శాఖ మంత్రిగా 24 వేల రూపాయలు పుట్టి అమ్ముతుందని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో రైతులు సుభిక్షంగా ఉన్నారని అన్నారు. ఈరోజు గ్రామాల్లో ఎక్కడికెళ్ళినా వైసీపీని ప్రజలు ఆశీర్వదించే పరిస్థితి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వజ్రమ్మ ,మండల కన్వీనర్ హరి గోపాల్ రెడ్డి, సుధాకర్ రెడ్డి ,ఉమా రెడ్డి, గూళ్ల ప్రభాకర్ రెడ్డి, గురువింద పూడి సర్పంచ్ సమత, ఎంపీటీసీ శిరీషా, మల్లికార్జున్ రెడ్డి, ఓ సూరయ్య, చెందులూరు శ్రీనివాసులు, మురళీధర్ రెడ్డి, గూళ్ళ శ్రీనివాసులు రెడ్డి ,గుండాల రమేష్ ,నరేంద్ర రెడ్డి, ప్రదీప్ రెడ్డి, రామచంద్రారెడ్డి, ఎస్.కె చాన్ బాషా, గుమ్మ రవీంద్ర, ప్రదీప్ రెడ్డి, కూరపాటి కరిముల్లా, మరుపూరు మోహన్ నాయుడు, కసుమూరు పెంచలయ్య, మండల కో ఆప్షన్ సభ్యులు ఎస్ కె నాగూరు, చిలక మాలకొండయ్య, గుండాల ఆదినారాయణ, వినోద్, పెద్ద ఎత్తున వైసిపి అభిమానులు, కార్యకర్తలు, మహిళలు,తదితరులు పాల్గొన్నారు

జగన్‌కు ఓటేస్తే మళ్లీ విధ్వంసమే :ఇంటూరి సౌజన్య

విశాలాంధ్ర-వలేటివారిపాలెం : మరోసారి జగన్మోహన్ రెడ్డి మాయమాటలు విని ఓటేస్తే రాష్ట్రంలో మళ్లీ విధ్వంసం తప్పదని ఇంటూరి నాగేశ్వరరావు సతీమణి సౌజన్య అన్నారు. వలేటివారిపాలెం మండలం కలవళ్ల గ్రామంలో ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ మినీ మేనిఫెస్టో పథకాలను వివరిస్తూ కరపత్రాలు పంచారు. సౌజన్య మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వంతో పోలిస్తే ఈ ఐదేళ్ల వైసీపీ పాలనలో పదిశాతంకూడా అభివృద్ధి జరగలేదని, రాష్ట్రంలో ఎక్కడ చూసినా పరిస్థితి ఇలాగే ఉందన్నారు. రాబోయే ఉమ్మడి ప్రభుత్వంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళ ఖాతాలో నెలకు 1500 రూపాయలు, ప్రతి ఇంట్లో చదివే పిల్లలందరికీ ఏడాదికి 15 వేల రూపాయలు, ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్ల పంపిణీ జరుగుతుందన్నారు. అలాగే అవ్వ తాతల పింఛన్ 4 వేలు, వికలాంగుల పింఛన్ 6 వేలకు పెంచి ఇస్తారని తెలియజేశారు. కేవలం సంక్షేమం మీదనే కాకుండా అభివృద్ధిపైనా చంద్రబాబు నాయుడు దృష్టి పెట్టి ప్రజలకు సుపరిపాలన అందిస్తారని తెలిపారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే చదువుకున్న యువతకు మంచి ఉద్యోగాలు వస్తాయని, భవిష్యత్తు బాగుపడుతుందని చెప్పారు. వచ్చే నెల 13వ తేదీన జరగబోయే ఎన్నికల్లో టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఇంటూరి నాగేశ్వరరావు, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారికి సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి భారీ విజయం అందించాలని సౌజన్య కోరారు.కార్యక్రమంలో గ్రామ పార్టీ నాయకులు, మహిళలు, యువకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బీసీ ఉద్యమాల్లో బుర్ర మధుసూదన్ యాదవ్ క్రియాశీలక పాత్ర

రాజ్యసభ సభ్యులు, బీసీ సంఘం జాతియ నాయకులు ఆర్. కృష్ణయ్య కితాబు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : బుర్ర మధుసూదన్ యాదవ్ దమ్మున్న నాయకుడని బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య కితాబిచ్చారు గురువారం సాయంత్రం కందుకూరు పట్టణంలోని బుర్ర మధుసూదన్ యాదవ్ కార్యాలయంలో పాత్రికేయల సమావేశంలో ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ, బుర్ర మధుసూదన్‌కు ఆంధ్రప్రదేశ్ ,తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో కూడా మంచి పేరు ప్రఖ్యాతులు ఉన్నాయన్నారు. బీసీ ఉద్యమాల్లో బుర్ర మధుసూదన్ యాదవ్ క్రియాశీలక పాత్ర పోషించిన సందర్భంను ఆయన గుర్తు చేశారు . స్థానిక తెలుగు దేశం పార్టీ అసెంబ్లీ అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు, నెల్లూరు జిల్లా వైకాపా ఎంపీ అభ్యర్థి విజయసాయి రెడ్డిని విమర్శించడం అహే తుకమన్నారు. విజయ సాయి రెడ్డి దేశంలోనే గొప్ప మేధావి అయినటువంటి ఎంపీ అభ్యర్థిని, ఆయనంటే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కూడా వల్లమాలిన అభిమానం అని ఆయన ఈ సందర్భంగా చెప్పారు. తాను 1978లో బీసీలకు సంక్షేమము, అభివృద్ధి కోసం రెండు వేల మందితో ఆనాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ముట్టడి చేసి బీసీలకు ఉపయుక్తమైన జీవోలను తెచ్చినట్లు ఆయన చెప్పారు. బీసీల కోసం ఘనమైన పోరాటం చేసినటువంటి చరిత్ర తనదని ఆర్ కృష్ణయ్య ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా కందుకూరు ఎమ్మెల్యే అభ్యర్థి బుర్ర మధుసూదన్ మాట్లాడుతూ, లోకల్ ,నాన్ లోకల్ సమస్య పనికిమాలిన ఓ పిచ్చి ప్రశ్నగా అభివర్ణించారు. తెలుగుదేశం ఎమ్మెల్యే అభ్యర్థి నాగేశ్వరరావు తనను నాన్ లోకల్ అని పదేపదే ప్రస్తా వించడం

2

కాంగ్రెస్ తోనే నా ప్రయాణం :కొండా అనిల్ కుమార్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : ఎన్నికల నేపథ్యలో టికెట్ల కేటాయింపును కాంగ్రెస్ పార్టీలో గత కొద్ది రోజుల క్రితం ఏర్పడిన రాజకీయ సంక్షోభంలో భాగంగా నెల్లూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ జిల్లా అధ్యక్షులైన కొండా.అనిల్ కుమార్ నెల్లూరు జిల్లా పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ రెబల్ అభ్యర్థిగా పోటీ చేయనున్నట్లు కొనసాగుతున్న ప్రచారానికి తెరదించారుఈ సందర్భంగా ఆయన గురువారం ప్రకటన చేస్తూ తాను ఎలాంటి పరిస్థతుల్లోనైనా కాంగ్రెస్ పార్టీని వీడేది లేదని .రాష్ట్ర విభజన తర్వాత నెల్లూరు జిల్లా కాంగ్రెస్ పార్టీలో ఎంతో క్రియాశీలకంగా వ్యవహరించడమే కాకుండా 2019 ఎన్నికల్లో ఉమ్మడి నెల్లూరు జిల్లాకు సంబంధించిన పదకొండు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో సన్నిహితంతో పాటు సొంత కేడర్., బంధువర్గం కూడా వుందని తెలిపారు.అంతేగాకుండా నెల్లూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చేవూరు.దేవకుమార్ రెడ్డి ప్రధానఅనుచరుడిగా శక్తివంచన లేకుండాచురుగ్గా పనిచేసి నెల్లూరు జిల్లా కాంగ్రెస్ అభివృద్ధికి తోడ్పడు తానని ఏటువంటి వ్యక్తిగత విమర్శలు కాకుండా విధాన పరమైన లోపాలపై అధికార పార్టీ వైఫల్యాలను ఎండగట్టడంలో అలాగే ప్రజల పక్షాన నిలబడివారి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్ళిపరిష్కరించడంలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును సొంతం చేసుకున్నాన న్నారు.ఆర్థిక స్థోమత ఉన్న తనకు ఎన్నికల్లో పోటీ చేసేందుకు టికెట్టు కేటాయించకపోగా క్రొత్తగా పార్టీలో చేరిన వారికి టికెట్లు ఇవ్వడం ఒకటికి రెండుసార్లు టికెట్టు ఇచ్చి పార్టీని భ్రష్టు పట్టిస్తున్నందుకు ప్రత్యక్షంగా పరోక్షంగా కారణమైన అధిష్టానం మీద కోపంతో కాంగ్రెస్ పార్టీ రెబల్ అభ్యర్థిగా నెల్లూరు జిల్లా పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేసేందుకు రంగం సిద్ధం చేసుకున్నట్లు వస్తున్న వార్తలు నిజమేనన్నారు. ప్రస్తుతం నెల్లూరు జిల్లా పార్లమెంటు అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ జిల్లా మాజీ కలెక్టర్ కొప్పుల. రాజు ఎంపిక చేయడంతో ఆయన గెలుపు కోసం కృషి చేస్తేనే తప్ప నేనుఎన్నికలలో ంబల్ అభ్యర్థిగా పోటీ విరమించుకోవాలని అందుకు ప్రత్యామ్నయంగా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో తనకు ఒక ప్రత్యేక గుర్తింపును హోదాను అందిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.పీసీసీ అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిల రెడ్డి కాంగ్రెస్ పార్టీ కోసం చేసిన సేవలను పార్టీ గుర్తించిందని పార్టీలో కీలకమైన స్థానాన్ని కల్పిస్తామని భరోసాను ఇచ్చినట్లు కూడా స్పష్టం చేశారు.

మధుసూదన్ యాదవ్ క్రియాశీలక పాత్ర

(మొదటి పేజీ తరువాయి)

సమంజసం కాదన్నారు. మంగళగిరిలో పోటీ చేసే లోకేష్ ది ఏ లోకల్? అన్నారు. అదేవిధంగా పురందరేశ్వరి ఎక్కడ పుట్టింది, ఎక్కడ మెట్టింది ,ఎక్కడ ఎన్నికల్లో పోటీ చేస్తుంది నాగేశ్వరరావు గుర్తుంచుకోవాలన్నారు, పవన్ కళ్యాణ్ సైతం పిఠాపురంలో పోటీ చేస్తున్నారంటే, అతను పిఠాపురంలో జన్మించారా? అని ప్రశ్నించారు. అర్థరహిత విమర్శలు చేయడం తెలుగుదేశం పార్టీ నాయకులకు తగదని, ఆయన ఈ సందర్భంగా ఘాటుగా స్పందించారు. అదేవిధంగా గొప్ప నాయకుడిగా పేరు సంపాదించినటువంటి విజయసాయిరెడ్డిని కూడా ఇంటూరి నాగేశ్వరరావు విమర్శించడాన్ని బుర్ర మధుసూదన్ యాదవ్ ఈ సందర్భంగా తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో జూపూడి ప్రభాకర్ రావు వైకాపా నాయకులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంఘాల బాధ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నిహారిక రెడ్డి ఇంటింటి ప్రచారం

విశాలాంధ్ర-ఉదయగిరి : పట్టణంలోని దిలార్ బాయ్ వీధి షబ్బీర్ కాలనీలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి కోడలు నిహారిక రెడ్డి గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు దిలార్ భాయ్ వీధి షబ్బీర్ కాలనీలోని ప్రతి ఇంటికి వెళ్లి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ అపాచీ తరఫున పోటీ చేస్తున్న మా మామయ్య మేకపాటి రాజగోపాల్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వేణుంబాక విజయసాయిరెడ్డికి ఓటేసి గెలిపించాలని కోరారు స్థానిక మహిళలు నిహారిక రెడ్డికి ఘన స్వాగతం పలికారు రాష్ట్ర ప్రభుత్వం నుంచి అనేక సంక్షేమ పథకాలు పార్టీలకతీతంగా అందుతున్నాయని తప్పక ఫ్యాన్ గుర్తుకు ఓటేస్తామని మహిళలు తెలిపారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ గానుగుంటపల్లి ఓబుల్ రెడ్డి (సీఎం) గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ షేక్ ముర్తుజ హుస్సేన్ మండల కో ఆప్షన్ నెంబర్ షేక్ సుభాని వర్క్ బోర్డ్ డైరెక్టర్ గడాల్సి ఎస్థాని వార్డ్ మెంబర్ ఉప్పుటూరు శీను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ ఎస్థాన్ రాజారెడ్డి మహిళలు తదితరులు పాల్గొన్నారు

నేదురుమల్లి నామినేషన్‌కు భారీగా తరిలిన రాపూరు యువత

విశాలాంధ్ర - రాపూరు : వేంకటగిరి నియేజక వర్గ వైఎస్ఆర్ సిపి ఎం ఎల్ఏ గా నేదురు మల్లి రాంకుమార్ రెడ్డి, నామినేషన్ సందర్భంగా గురు వారం మండల వైఎస్ఆర్ సిపి ప్రముఖులు మాజీ ఎఎంసి చెర్మెన్ పాప కన్ను మధుసూదన్ రెడ్డి నె తృత్వంలో మండల అధ్యక్షులు పాప కన్ను దయాకర్ రెడ్డి,జెసి ఎస్ ఇంచార్జీ దందొలు లక్ష్మీనారాయణ రెడ్డి అద్వార్యాన రాపూరు వైఎస్ ఆర్ సిపి యువ నాయకుడు గుండు భాస్కర్ అద్వర్యాంలో యువనాయ కులు చరణ్,సాయి సందీప్, అబ్దు ల్,అభి,ప్రతీప్,హరి,అర్జున్,చంద్ర, మస్తాన్,పండు,కార్తిక్,మెహతాబ్, వేంకటేష్,కిషోర్ నాయకులతో 1000మంది యువతతో ఉత్సా హంగా ఉత్తెజంగా నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పక్కాగాఎన్నికలప్రవర్తనానియమావళి అమలు- కలెక్టర్‌హరినారాయణన్

విశాలాంధ్ర బ్యూరోనెల్లూరు: ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం జిల్లాలో ప్రవర్తనా నియమావళిని అమలు చేస్తున్నామని జిల్లాఎన్నికల అధికారి, కలెక్టర్ హరి నారాయణన్ ఎన్నికల పరిశీలకులకువివరించారు. గురువారం స్థానిక ఎన్నికల కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో వ్యయ పరిశీలకులు, సాధారణ పరిశీలకులతో కలెక్టర్, ఎస్పీ సమావేశమయ్యారు. ఈ సమావేశంలో జిల్లాలో జరగనున్న ఎన్నికలకు చేసిన ఏర్పాట్లను, జిల్లా భౌగోళిక పరిస్థితిని కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పరిశీల కులకువివరించారు.జిల్లాలో నెల్లూరుపార్లమెంటరీ నియోజక వర్గంలో 7అసెంబ్లీ నియోజకవర్గాలు, ఒకటిన్నర నియోజకవర్గం తిరుపతి పార్లమెంటు పరిధిలో ఉన్నాయని తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు ఓటర్లు 20,59,546 మంది ఉండగా పురుషులు 10,07,444 మంది, 10,51,891 మంది మహిళా ఓటర్లుగా ఉన్నారని వివరించారు. పూర్తిస్థాయి ఓటర్ల వివరాలు కొద్ది రోజులలోవస్తాయన్నారు.1444 పోలింగ్ లోకేషన్లు,2470 పోలింగ్ కేంద్రాలుఏర్పాటు చేసినట్లు చెప్పారు. 14657మంది ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారని,వారిని ఎన్నికల విధులకు వినియోగిస్తున్నామని,అవుట్‌సోర్సింగ్ కాంట్రాక్టు, వాలంటీర్లను ఎన్నికలవిధుల్లోవినియోగించడం లేదని తెలిపారు. గత ఎన్నికలలో 79శాతం పోలింగ్ నమోదు కాగా,ఈసారి 85శాతం పోలింగ్ శాతం పెంచడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు కనీస మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని, టెంటు, తాగునీరు, క్యూలైన్లు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. వృద్ధులు, వికలాంగుల కోసం ప్రతి పోలింగ్ కేంద్రంలో ర్యాంపులు,ప్రతి పోలింగ్‌లోకేషన్‌కు ట్రై సైకిల్ ఏర్పాటు చేస్తున్నామన్నారు.వారికి సహాయం కోసంఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్‌స్టూడెంట్స్‌ను వినియోగిస్తున్నామన్నారు. 85 సంవత్సరాలు దాటిని వృద్ధులకు, దివ్యాంగుల కోసం ప్రతి గ్రామంలో రవాణా సౌకర్యం కోసం ఒక ఆటోను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.గత ఎన్నికలలో వివిధ సెక్షన్ల క్రింద 1514 కేసులు పోలీసులు నమోదు చేశారని, 29 లక్షల విలువైన మద్యం,1.22 కోట్లు నగదు, ఉచితాలకు ఎంపిక చేసిన 1.71 కోట్ల విలువైనవి గత ఎన్నికలలో సీజ్ చేసినట్లు చెప్పారు. ఎన్నికల పటిష్ట నిర్వాహణకు 16మంది నోడల్ అధికారులను నియమించామన్నారు. ఇప్పటివరకు 450 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు గుర్తించామన్నారు.అధికారులకు శిక్షణాకార్యక్రమాలు నిర్వహించామన్నారు. ఎన్నికల నిర్వహణ లో పారదర్శకత కోసంరాజకీయపార్టీల ప్రతినిధులతోసమావేశాలు నిర్వహించామన్నారు. ఇప్పటివరకు18వేల మంది ఫామ్12 అందజేశారని, ఇతర జిల్లాలో ఓట్లు ఉన్నవారికి ఓటు హక్కు వినియోగించుకోవడానికి నెల్లూరులో ఫెసిలిటేషన్ సెంటరు ఏర్పాటు .ఇదే జిల్లాలో ఓటుహక్కు ఉన్నవారికి ఆయా నియోజకవర్గాల్లో ఫెసిలిటేషన్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు.వారందరూ మే నెల5, 6,7 తేదీల్లో ఆయా ఫెసిలిటేషన్ సెంటర్లలోఓటుహక్కువినియోగించుకోవచ్చునన్నారు. హెూం ఓటర్లుగా 1712మందిని గుర్తించామని, మొదటిదశలో మే 3వ తేదీ నుంచి 5వ తేదీ వరకు, రెండవ దశలో 8 నుంచి 10వ తేదీ వరకు ఓటుహక్కు వినియోగించుకునేలా ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. వెబ్ కాస్టింగ్ పూర్తి స్థాయిలో ఏర్పాటు చేశామని, ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి టీమ్‌లను నియమించి కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో జనరల్ అబ్జర్వర్స్ రామ్ కుమార్ గౌతమ్, నితిన్ సింగ్ బాధురియా, కరే గౌడ, పోలీస్ అబ్జర్వర్ అశోక్ పి దుదే, ఎన్నికల వ్యయ పరిశీలకులు జ్యోతి మోయ్ బైలంగ్, కంచన్ రామ్ మీనా, ప్రసాద్ దత్తాత్రేయ ఎస్పీఅరిఫ్ అఫీజ్,డిఆర్ఒ లవన్న, ఎస్పీ సౌజన్య, పాల్గొన్నారు.

ఘనంగా వినుత కోటా జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌ఛార్జి వినుత కోటా జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా జరుపుకున్నారు. వినుత కోటా జన్మదినం సంద ర్భంగా పెద్ద ఎత్తున శ్రీకాళహస్తి నియోజకవర్గం పరిధిలోని 4 మండలాల్లో నాయకులు, జనసైనికులు, వీర మహిళలు పెద్ద ఎత్తున సంబరాలు జరిపి 14 చోట్ల కేక్ కట్టింగ్, అన్నదానం, ఇతర సేవా కార్యక్రమాలు నిర్వహించారు. వినుత కోటా జన్మదినంను పురస్కరించుకొని రామసేతు వంతెన వద్ద భవన నిర్మాణ కార్మికుల సమక్షంలో కేక్ కట్ చేసి, అన్నదానం నిర్వహించారు. అలాగే శ్రీకాళహస్తి పట్టణంలోని గోశాల నందు గోవులకు దానా అందించడం జరిగింది. శ్రీకాళహస్తి పట్టణం ఏరియా ఆసుపత్రి నందు రోగులకు బ్రేడ్, జ్యూస్, పండ్లు పంపిణీ చెయ్యడం జరిగింది. శ్రీకాళహస్తీశ్వర ఆలయం , బిక్షాల గాలి గోపురం వద్ద అన్నదానం చేశారు. శ్రీకాళహస్తి పట్టణం పెళ్లి మండపం వద్ద కేక్ కట్టింగ్, అన్నదానం నిర్వహించారు. శ్రీకాళహస్తి పట్టణం, బస్టాండ్ సెంటర్ వద్ద కేక్ కట్టింగ్, అన్నదానం నిర్వహించారు. శ్రీకాళహస్తి పట్టణం, ఇందిరా కాలనీ నందు కేక్ కట్టింగ్, అన్నదానం నిర్వహించారు. తొట్టంబేడు మండలం, చిలకావారి కండ్రిగ నందు కేక్ కట్టింగ్ నిర్వహించారు. శ్రీకాళహస్తి పట్టణం, బంగారమ్మ కాలనీ నందు కేక్ కట్టింగ్ నిర్వహించారు. తొట్టంబేడు పంచాయతీ లోని అమ్మ ఆశ్రమం నందు వృద్ధులకు పండ్లు, బ్రేడ్ పంపిణీ చేశారు. ఏర్పేడు టౌన్ నందు కేక్ కటింగ్ ,అన్నదానం నిర్వహించారు. ఏర్పేడు మండలం, వికృత మాల ఆశ్రమం నందు కేక్ కటింగ్ చేసి, స్నాక్స్ అందించారు. రేణిగుంట మండలం అక్షయ క్షేత్రం అందు బియ్యం, నిత్యావసర వస్తువులు వితరణ చేశారు. రేణిగుంట పట్టణం బస్టాండ్ సెంటర్ వద్ద భారీ కేక్ కట్ చెయ్యడం జరిగింది. పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు శ్రీకాళహస్తి పట్టణం లోని పార్టీ కార్యాలయం నందు వినుతని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ఒలంపియాడ్ పరీక్ష ఫలితాలలో...

రాయలసీమ జూనియర్ కళాశాల విద్యార్ధులు ప్రతిభ

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : అరిహంట్ పబ్లికేషన్స్ వారు నిర్వహించిన నేషనల్ ఒలంపియాడ్ పరీక్షల్లో రాయలసీమ జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభతో నేషనల్ ర్యాంకులు కైవసం చేసుకున్నారు. 2024 జనవరిలో అరిహంట్ పబ్లికేషన్స్ వారు నిర్వహించిన నేషనల్ ఒలంపియాడ్ ఎగ్జామ్స్ ఫలితాలు విడుదలయ్యాయి. ఈ ఫలితాలలో స్థానిక రాయలసీమ జూనియర్ కళాశాల విద్యార్థులు గణిత శాస్త్రంలో ఎస్.కె అఖియాకు నేషనల్ ర్యాంకు -1, కె. పృథ్వీరాజ్ కు నేషనల్ బ్యాంక్- 3 సాధించారు. ఈ ఒలంపియాడ్ ఎగ్జామ్ ను మొత్తం 50 మంది వ్రాయగా ఇందులో 23 మందికి నేషనల్ ర్యాంకులు వచ్చాయి. ఈ సందర్భంగా కళాశాల నందు ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ సుబ్బరామిరెడ్డి, ప్రిన్సిపాల్ జయ భారత రెడ్డిలు మొదటి ర్యాంకు సాధించిన ఎస్.కె. అఖియాకు, మూడో ర్యాంకు సాధించిన కే.పృథ్వీరాజ్ కు మెడల్స్, సర్టిఫికెట్లు అందజేశారు. మిగిలిన 23 మంది విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందించి, ర్యాంకులు సాధించిన విద్యార్థులందరిని అభినందించారు.

పది ఫలితాల్లో సెయింట్ జోసెఫ్ స్కూలు విద్యార్థుల ప్రభంజనం

విశాలాంధ్ర -ఉలవపాడు : ఉలవపాడు సెయింట్ జోసెఫ్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో కళాశాల కరస్పాండెంట్ వర్గీస్ మాటాడుతూ పదో తరగతి పరీక్షలు ఫలితాలు అంటే గురుకొచ్చేది సెయింట్ జోసెఫ్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ అని తెలియజేశారు కళాశాలలో టాప్ ర్యాంకులు సాధిస్తున్న విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. చాలా సంవత్సరాలుగా ఉలవ పాడు వైపు రాష్ట్ర మొత్తం చూసేలా చేసిన విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యా యులకు తల్లిదండ్రులకు అయినా కృతజ్ఞతలు తెలియజేశారు. పదో తరగతి చదువుతున్న మొత్తం పిల్లలు 48 మంది 48 మందికి 48 మంది పాస్ అవ్వటం మాకు చాలా ఆనందంగా ఉంది వీరిలో పి . అమీనా 600/590.. బి.జస్వంత్.600/584 తల్లిదండ్రులు మా విద్యాసంస్థ మీద పెట్టుకున్నా నమ్మకాన్ని తగిన ఫలితాలు ప్రతి ఏడాది అందిస్తున్నామని తెలిపారు. సెయింట్ జోసెఫ్ కళాశాల కరస్పాండెంట్ వర్గీస్ పిల్లలను అభినందించారు.

నేడు పోస్టల్ బ్యాలెట్‌కు ఆఖరిరోజు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : ప్రతి ఉద్యోగి తప్పకుండా పోస్టల్ బ్యాలెట్ వినియోగించు కోవాలని ఎన్నికల విధులలోఉన్న ఉద్యోగులకు శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా జేఏసీ చైర్మన్ మన్నేపల్లి పెంచలరావు విజ్ఞప్తి చేశారు. ఏపీఎన్‌జీజీఓస్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారుపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లాలోని ఉద్యోగులందరూ ఓటు హక్కును ఉపయోగించుకోవాలని, ఫోరం12ని జమచేయడానికి 26 నేడే ఆఖరిరోజు కాబట్టి ఎన్నికల సిబ్బంది అందరూ సంబంధిత రిటర్నింగ్ అధికారులకు జమ చేయాలని కోరారు.

ధ్యానం మానసిక వికాసానికి సోపానం

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : ప్రతినిత్యం ధ్యానం సాధన చేయడం వల్ల ఒత్తిడి తగ్గడం, దృష్టి పదును పెరగడం మరియు జ్ఞాపకశక్తి మెరుగుపడు తుందని ప్రముఖ ధ్యాన మాస్టర్ సాయి రాం పేర్కొన్నారు.ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాలలో డిప్లమా విద్యార్థులతో సాయిరాం బుధవారం ధ్యాన అభ్యాసన చేయించారు. ప్రతిరోజు ధ్యానం చేస్తే మెదడులో సెరిబ్రల్ కార్తెక్స్ మందంగా అవుతుందన్నారు. తద్వారా విద్యార్థుల శ్రద్ధ మరియు జ్ఞాపకశక్తి మెరుగుపడు తుందన్నారు. ముఖ్యంగా ఒత్తిడికి లోనవుతున్న విద్యార్థులు ధ్యాన సాధన ద్వారా సానుకూల భావోద్వేగాలను పెంపొందించుకుంటారని, మానసికంగా స్థిరంగా ఉంటారని పలు అధ్యయనాలలో రుజువైందన్నారు. విద్యార్థులు చదువులో రాణించడానికి నిత్య ధ్యాన సాధన చాలా ఉపయోగపడుతుం దన్నారు కళాశాల టెక్నికల్ డైరెక్టర్ కంచర్ల విజయ శ్రీనివాస్. తమ విద్యార్థుల మానసిక ఉల్లాసం కొరకు సాయిరాం గారితో ప్రతిరోజు ధ్యాన సాధన తరగతులను నిర్వహించే కార్యాచరణ రూపొందించామన్నారు. ఈ కార్య క్రమంలో బాయ్స్ హాస్టల్ వార్డెన్ ఓ.రజిని కాంత్ తదితరులు పాల్గొన్నారు.

తెదేపా ఇంటింటి ప్రచారం

విశాలాంధ్ర-ఉదయగిరి : మండల పరిధిలోని సున్నం వారి చింతల గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రఆర్గనైజింగ్ సెక్రటరీ మాజీ జెడ్పీ చైర్మన్ పి చంచల బాబు యాదవ్ ఇంటింటి ప్రచార గురువారం నిర్వహించారు ఈ కార్యక్రమానికి అపూర్వ స్పందన లభించింది. మహిళలు హారతులు పూలవర్షంతో ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం గ్రామస్తులను ఉద్దేశించి చంచల బాబు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని గెలిపించుకుంటేనే సంక్షేమం అభివృద్ధి మన పిల్లలకు ఉద్యోగాలు లభిస్తాయని గత ఐదు సంవత్సరాలుగా కరెంటు బిల్లులు ఆర్టీసీ చార్జీలు డీజిల్ పెట్రోల్ ధరలు నిత్యవసర సరుకులు విపరీతంగా పెంచారని కావున ప్రజలు తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టాలని ఎంపీ అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారిని ఎమ్మెల్యే అభ్యర్థిగా కాకర్ల సురేష్ గారిని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ బయన్నయాదవ్ చెన్నారెడ్డి కుమ్మిత ఓబుల్ రెడ్డి మాజీ సర్పంచ్ రమణారెడ్డి మాజీ మాజీ ఎంపీటీసీ సిహెచ్ రమణయ్య సర్పంచ్ బాలయ్య బిజెపి మండల కన్వీనర్ వెంకటేశ్వర్లు మాజీ సర్పంచ్ ఆవుల మధు మాభాష కాన్స కాంతారావు మండల మహిళా అధ్యక్షురాలు అంకమ్మ జల్సా యాదవ్ హరీష్ యాదవ్ బాల అంకయ్య బాలకృష్ణ వినోద్ యాదవ్ కొండలరావు ఈశ్వర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో బుర్ర సతీమణి లక్ష్మీ

విశాలాంధ్ర-గుడ్లూరు : స్థానిక గుడ్లూరు లోని ఎస్సీ కాలనీలో జరిగిన ఎన్నికల ప్రచారం పాల్గొన్న బుర్ర మధుసూదన్ యాదవ్ సతీమణి లక్ష్మీ, కుమారుడు లక్ష్మి నారాయణ గ్రామంలో గడపగడపకు తిరిగి జగనన్న అందించిన సంక్షేమ పథకాలను వివరిస్తూ, ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి తన తండ్రి బుర్ర మధుసూదన్ యాదవ్ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు . లక్ష్మీ కు గ్రామంలో అడుగు అడుగునా ప్రజలు బ్రహ్మరథం పట్టారుఅనంతరం ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఇంట్లో మేలు జరగాలన్న, ప్రతి పేదవాడు సంతోషం గా ఉండాలన్న , రాబోయే ఎలక్షన్ లో ప్రతి ఒక్కరూ జగనన్న కు సపోర్ట్ గా ఉండాలని,అలాగే రానున్న ఎలక్షన్ లల్లో ఎంపీ అభ్యర్థి గా విజయ సాయి రెడ్డి మరియు ఎమ్మెల్యే అభ్యర్థి ఐనా తన భర్తను ప్రతి ఒక్కరు అశ్విరదించి ఫ్యాన్ గుర్తు కు ఓట్ వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుడ్లూరు మండల కన్వీనర్ కాపులూరి కృష్ణ యాదవ్, గుడ్లూరు మండల ఎంపీపీ పులి రమేష్,వైస,గుడ్లూరు మండలం జడ్పిటిసి సభ్యులు కోర్సుపాటి బాపిరెడ్డి, గుడ్లూరు మండల జెసిఎస్ కన్వీనర్ గాజుల కిషోర్,,బిల్లా రమణయ్య,, చిట్యాల రవి,గొర్ల రమేష్, మాధవరెడ్డి,కాపులూరి అశోక్ ,గుడ్లూరు మండల సర్పంచ్లు ఎంపీటీసీ సభ్యులు, గుడ్లూరు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

బిట్రగుంట రైల్వే క్రీడా మైదానంలో ఏడిఆర్ఎం

విశాలాంధ్ర- బిట్రగుంట : బిట్రగుంట లోనిరైల్వే క్రీడామైదానానికి గురువారం విజయవాడ రైల్వే డివిజన్ సహాయ రైల్వే డివిజనల్ మేనేజర్ కొండ శ్రీనివాసరావు విచ్చేశాడు బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అభివృద్ధి చేసిన క్రీడా మైదానాన్ని చూసి ఆయన సంతృప్తిని వ్యక్తం చేశాడు వాకర్ సభ్యులు జీవన్ కుమార్ ఎఫ్ ఏ రాజ్ శ్యామ్ సుధాకర్ తో కలిసి కొంతసేపు వాకింగ్ చేశాడు. ఈ సందర్భంగా వాకర్స్ సభ్యులు రైల్వే ఇన్స్టిట్యూట్ క్రీడా ప్రాంగణాల అభివృద్ధికి సంబంధించి కొన్ని సమస్య లను ఆయన దృష్టికి తీసుకుని వెళ్లారు సానుకూలంగా స్పందించిన ఆయన అవసరమైన సహాయం చేస్తానని హామీ ఇచ్చాడు అనంతరం రైల్వే స్టేషన్ లోని పలు కార్యాలయాలను ఆయన పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశాడు పై కార్యక్రమంలో ఆయన వెంట బిట్రగుంట రైల్వే అధికారులు వాకర్ సభ్యులు తదితరులు ఉన్నారు.

టిడిపి కార్యాలయంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులతో సమావేశం- చెన్ను,దందొలు

విశాలాంధ్ర -రాపూరు : రాపూరులోని మద్దులమడుగులో వున్నతెలుగు దేశం పార్టీ కార్యాలయంలో గురు వారం ఉదయం 10 గంబీలకు టిడిపి, జనసేన, బిజెపి ఎంఆర్ పిఎస్ నాయకులతోసమావేశం నిర్వ హిం చడం జరుగుతుందని. సినీ నటుడు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయ కుడు నందమూరి బాలకృష్ణ ఈ నెల 27వ తేది రాపూరు లో ఎన్నిక ల ప్రచారంలోపాల్గొంటున్న సందర్భం గా ప్రచారం జయప్రదం చెసెందుకు ఏర్పాట్లు పై చర్చించెందుకు శుక్రవా రం తెలుగు దేశం కార్యాలయంలో టిడిపి,బిజెపి,జనసేన,ఎంఆర్ పి ఎస్ మండల నాయకులతో, నాయ కులతో సమావేశం ఏర్పాటు చెయ డం మైనదని.మండలం లోని టిడిపి జన సేన,బిజెపి,ఎంఆర్ పి ఎస్ మం డల స్థానిక నాయకులు పాల్గోనాల ని,టిడిపి నాయకులు ప్రముఖ పు ణ్యక్షేత్రమైన పెంచలకోన క్షేత్ర దెవ స్థాన పాలకవర్గ మాజీ చెర్మన్ చెన్ను తిరుపాల రెడ్డి,టిడిపి మండల అద్య క్షులు దందొలువేంకటేశ్వరరెడ్డి సం యుక్తంగా తెలియజెసారు.

వైసిపి అభ్యర్థి నేదురుమల్లి నామినేషన్‌లో మండల కార్యకర్తలు

విశాలాంధ్ర - రాపూరు : వేంకటగిరి నియోజక వర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంఎల్ఏ అభ్యర్థి నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి గురువారం నామినేషన్ కార్యక్రమానికి రాపూరు మండల నేతలు తరలివెళ్లారు. రాపూరు మండలసీని యర్ వైఎస్ఆర్ సిపిప్రముఖులు మాజీ ఎఎంసి చెర్మన్ పాప కన్ను మధు సూదన్ రెడ్డి నెత్రుత్వం లోమండల నాయకులు మండల వైఎస్ఆర్ సిపి అద్యక్షులు పాప కన్ను దయాకర్ రెడ్డి, వైఎస్ఆర్ సిపి సీనియర్ నెత బత్తిన పట్టాభి రామిరెడ్డి,మండల వ్యవసాయ మండలి చెర్మన్ నెల్లూరు రవీంద్రారెడ్డి,మండల జెసిఎస్ ఇంచార్జీ దందొలు లక్ష్మీనా రాయణ రెడ్డి,వైస్ ఎంపిపి పోలం రెడ్డిపెంచల రెడ్డి,శ్రీకి రెడ్డి రాఘవ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చెర్మన్ శ్రీకి రెడ్డి శశిధర్ రెడ్డి, తిరుపతి పార్లమెంట్ మైనారిటీజిల్లా కార్యదర్శి డాక్టర్ ఖాదర్ భాషా, రా పూరు బిట్-2 ఎం పిటిసి రెవూరు రామచంద్రయ్య,దుగ్గిరెడ్డి నారసింహ రెడ్డి,కొప్పుల లీలా మోహన్ రెడ్డి, బండి రత్నాకర్ రెడ్డి,ఏటూరి మొరళీ రెడ్డి,మాదామల పిచ్చి రెడ్డి,గుండు రాఘవయ్య,గౌస్ పీర్,తుమ్మల పల్లి మధుసూదన్, గోళ్ళ కొండయ్య,బుజ్జి రెడ్డి,కెత సుబ్బారెడ్డి, ఏపూరు రమ ణారెడ్డి,గోపాల్ రెడ్డి,వర బాబు, వెళ్లారు. గురువారం వివిధ వాహనాల్లో నేదురు మల్లి రాం కుమార్ రెడ్డి నామినేషన్ కార్యక్ర మానికి బయలుదేరిన నాయకులు కార్యకర్తలు. నాయకులు కార్యకర్తలకు అన్ని సౌకర్యాలు కల్పించారు.

నేదురు మల్లి నామినేషన్‌కు జనసైన్యంతో నెల్లూరు రవీంద్రారెడ్డి

విశాలాంధ్ర -రాపూరు : వేంకటగిరి నియేజక వర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంఎల్ఏ అభ్యర్థి నేదురుమల్లి రాం కుమార్ రెడ్డి కుమార్ రెడ్డి నామినేషన్ దాఖలు చేసే శుభసందర్భంగా గురువారం రాపూరు మండలంగోను పల్లి స్థానిక వైసిపి ప్రము ఖులు మండల వ్యవసాయ సలహ మండలి చెర్మన్, ప్రముఖ పుణ్యక్షే త్రమైన పెంచలకోన దెవస్థాన పాల కవర్గ చెర్మన్ నెల్లూరు రవీంద్ర రెడ్డి, నెల్లూరు శివ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఒక బస్సు, ఐదు కార్లు, 17 ఆటోలు, 15 మోటర్ బైక్ లు తో 300 మంది జనాభాతో గోనుపల్లి నుండి పాల్గోనెందుకు జగనన్న అభిమాన సైన్యం తరలివెల్లారు.

సిఎం వైఎస్ జగన్ సిద్ధం బస్సుయాత్ర-పాపకన్ను మధు సూధన్ రెడ్డి

విశాలాంధ్ర - రాపూరు : రాపూరులో ఈనెల 28 వ తేది సి ఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బస్సు యాత్ర జరుగుతుంది. ఈ యాత్ర ఏర్పాట్ల ప రిశీలనకు మంత్రి పెద్దిరెడ్డి, ఎంపీ గురుమూర్తి,నేదురుమల్లి శుక్రవారం రానున్నారనిఎఎంసి చెర్మన్ పాపకన్ను మధుసూ దన్ రెడ్డి తెలియజెసారు. ఈ సంద ర్భంగా పాప కన్ను మాట్లాడుతూఈ నెల 28 వ తేదీ ఆదివారం మధ్యా హ్నం మూడు గంటలకు రాపూరు పట్టణంలోని మూడు రోడ్ల కూడలిలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సిద్ధం బస్సు యాత్ర జరుగుతుందని.ముఖ్యమంత్రి వైఎ స్ జగన్ మోహన్ రెడ్డి రాన్నుండడంతో రేపు ఏర్పాట్లు పరిశీలించేందుకు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ గురుమూర్తి, వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామకుమార్ రెడ్డి ఇతర పెద్దలు వస్తారని ఆయన తెలిపారు.

50వేల మెజార్టీతో విజయం నాదే

తోటపల్లి గూడూరు మండలంలో కాకాణి ప్రచారం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : సర్వేపల్లి నియోజకవర్గం, తోటపల్లి గూడూరు మండలం, విలుకానిపల్లి, పోట్లపూడి, కొత్తపాలెం గ్రామాలలో మంత్రి కాకాణి ఎన్నికల ప్రచారం కొనసాగించారు. పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. మంత్రి కాకాణి వెంట ప్రచారంలో పాల్గొని మహిళలు, రైతులు, అన్ని వర్గాల ప్రజలు సంఘీభావం తెలిపారు. గ్రామాలలో పూర్తిస్థాయి మౌలిక వసతులు కల్పించిన మంత్రి కాకాణికే తమ ఓటు అని సర్వేపల్లి ప్రజలు పేర్కొన్నారు. సర్వేపల్లి లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మంత్రి కాకాణిని 50 వేల పైచిలుకు మెజారిటీతో గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నార న్నారు. గడిచిన ఐదేళ్లలో అసంపూర్తిగా ఉన్న అన్ని అభివృద్ధి కార్యక్రమాలపై ప్రధానంగా దృష్టి సారించామని మంత్రి తెలిపారు.గ్రామాలు బాగుండాలి, గ్రామాలు అభివృద్ధి చెం దాలన్న లక్ష్యంతో ఎటువంటి వివాదాలు లేకుండా నిరం తరం పనిచేశామన్నారు.గడచిన ఐదేళ్లలో ప్రతి కుటుం బానికి లబ్ధి చేకూరేలా సంక్షేమ పథకాలు అమలు చేశాం దేశంలో ఎక్కడా లేని విధంగా 3 వేలు పెన్షన్ ఇంటి వద్దకే అందిస్తున్నామన్నారు.సంక్షేమ పథకాల అమలులో రాజకీ యాలు చూడలేదు. సంక్షేమ పథకాల అమలులో పేదరికమే అర్హతగా చూశామన్నారు. గ్రామాల్లో సిమెంట్ రోడ్లు, సైడ్ కాలువలు, సాగునీరు, తాగునీరు వసతి కల్పించినట్లు తెలి పారు. వందల కోట్లరూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని మంత్రి కాకాణి అన్నారు. సోమిరెడ్డి రకరకాల విన్యాసాలు ప్రదర్శిస్తూ ఓట్ల కోసం తిరుగుతున్నాడని కరోనా సమయంలో ప్రజలు ఇబ్బం దులు పడుతుంటే సోమిరెడ్డి ఎక్కడికి వెళ్లాడని ప్రశ్నించారు. మళ్లీ జగన్‌ను సీఎం చేయాలని, ఎమ్మెల్యేగా తనకు ఎంపీగా డాక్టర్ గురు మూర్తికి ఓటు వేసి గెలిపించాలని కోరారు.

నేటి నుండే కాంగ్రెస్ అభ్యర్థి కొప్పుల రాజు పర్యటన

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ :రాహుల్ గాంధీకి అత్యంత సన్నిహితులు మాజీ నెల్లూరు జిల్లా కలెక్టర్ నెల్లూరు పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కొప్పుల రాజు కాంగ్రెస్ ప్రచారంలో భాగంగా నేటి నుండి ఐదు రోజుల పాటు కందుకూరు అసెంబ్లీ నియోజకవర్గంలో విస్తృత పర్యటన జరుగుతుందని రాష్ట్ర పీసీసీ అధికార ప్రతినిధి శ్రీపతి సతీష్ తెలియజేశారు. కొప్పుల రాజు కలెక్టర్ గా ఉన్న సమయంలో సంపూర్ణ అక్షరాస్యత కోసం సుమారు 70 వేల వాలంటీర్లద్వారా పది నెలల పాటు రాత్రి క్లాసులుఇప్పించి సుమారు 50 లక్షల మందికి అక్షరాస్తులుగా తీర్చిదిద్దిన అపూర్వమైన ఘనత కొప్పుల రాజుది అని కొనియాడారు పేద ప్రజలకు భూమి పంచడంలో సాంఘిక సంక్షేమ హాస్టల్ వసతులు కల్పించడంలో రాష్ట్ర చరిత్రలో తిరుగులేని ముద్రవేశారు. నేటికీ ఆయన పేరు ప్రజా కలెక్టర్ అని బిరుదు కూడా ఉంది.రాష్ట్ర ప్రభుత్వంలో ఎనిమిది లక్షల మహిళా సంఘాలను ఏర్పాటు చేసి 30 వేల గ్రామ సమైక్యలను సుమారు 1000 మండలాల్లో సమైక్యలను ఏర్పాటు చేసి బ్యాంకుల ద్వారా ఐదు సంవత్సరాల్లో 15 వేల కోట్ల రూపాయలు పేదలకు పంచిపెట్టిన ఘనత శ్రీ కొప్పుల రాజు గారిదని, మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి సమయంలో పేదలకు పావలా వడ్డీని పరిచయం చేసిందే కొప్పులు రాజు అని కొని ఆడారు.ఇలాంటి గొప్ప ప్రజా నాయకుడు నెల్లూరు జిల్లా వాసి అయిన కొప్పుల రాజు నేడు నెల్లూరు పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నాడు కలెక్టర్ గాని అనేక వేల మందికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి కల్పించిన రాజు,రేపు పార్లమెంటు సభ్యులుగా మీరు గెలిపిస్తే దేశంలోనే నెల్లూరును అగ్రస్థానంలో నిలబెట్టే సత్తా కొప్పుల రాజు గారికి ఉందని కావున ఆయన ప్రచారాన్ని మీరు దీవించాలని ఆయనను గెలిపించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ కొప్పుల రాజు గారి ప్రచారం ఏ రోజుకు ఆరోజు పూర్తి వివరాలు మీడియాలో వెల్లడిస్తామని ప్రజలు ఆశీర్వదించాలని మనం చేస్తున్నాము.

మలేరియా వ్యాధి నివారణ పై అవగాహన

విశాలాంధ్ర - జలదంకి: జలదంకి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ ఏ శ్రీనివాసులు అధ్యక్షతన మలేరియా జ్వరం వ్యాప్తి చెందు విధానం, నివారణ పై వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆసుపత్రి విచ్చేసిన రోగులకు అవగాహనా కార్యక్రమం గురువారం జరిగింది. మురికి నీటిలో పెరిగే ఆడెనాఫిలస్ దోమ కాటు వలన మలేరియా వ్యాధి వస్తుందని తెలియజేశారు. దీనివలన రోగికి తీవ్రమైన చలి జ్వరముతో, క్రమేనా రక్తహీనతకు గురి అయ్యి మరణానికి దారి తీయవచ్చు అని తెలియజేశారు. ప్రజలందరూ ఇంటి ముందు ఇంటి పరిసరాలలో ఎలాంటి మురికి నీటి నిల్వలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, సాయంత్రం వేళల్లో ఇంటిముందు వేప ఆకు పొగ పెట్టుకోవడం, ఇంటి కిటికీలకు తలుపులకు మెష్షులు కుట్టించుకోవడం, దోమకాటుకు గురి కాకుండా దోమతెరలు వాడుకోవడం ద్వారా దోమకాటుకు గురికాకుండా చూసుకోవాలని తెలియజేశారు. ఎవరికైనా జ్వరం ఉన్నట్టయితే వెంటనే ఆసుపత్రికి వచ్చి రక్త పరీక్ష చేయించుకోవడం ద్వారా మలేరియా వ్యాధి నిర్ధారణ సకాలంలో చేసుకోవడం వల్ల పూర్తిగా చికిత్స అందించడం ద్వారా ఈ వ్యాధికి గురికాకుండా కాపాడుకోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ అర్.సోమేశ్వరరావు,హెల్త్ ఎడ్యుకేటర్ ఎన్. హరిప్రసాద్, ఫార్మసిస్ట్ కోటేశ్వరరావు, ఆశ,ఆరోగ్య కార్యకర్తలు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైసిపీ నేతలు టీడీపీలో చేరిక

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరు నగరంలోని గోమతి నగర్‌లోని నారాయణ క్యాంపు కార్యాలయంలో నగర డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నగర నియోజకవర్గం అభ్యర్థి పొంగూరు నారాయణ సమక్షంలో పలువురు తెలుగుదేశంపార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో అరవ ఆనంద బాబు,అరవకణిక్యం,కడియం రవితేజ,షేక్ బాజీ మిత్ర బృందం ఈ కార్యక్రమంలోదార్ల వెంకటేశ్వర్లు, మాజీ కార్పొరేటర్ దారా జయరాజా, జోసెఫ్(చిట్టీ), కమతం ప్రేమ్,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

వేములపాడులోవైసీపీ నుంచి టిడిపిలో చేరిక

విశాలాంధ్ర - జలదంకి : జలదంకి మండలంలోని వేములపాడు పంచాయతీ పరిధిలో వైసీపీ నుంచి టిడిపి పార్టీలోకి 10 కుటుంబాలు చేరాయి. కావలి ఎన్ డి ఏ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి సూచనలతో, వేములపాడు మాజీ సర్పంచ్ తేలపోలు పెద్ద పెంచలయ్య సారద్యంలో వింజమూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం చేరారు. ఉదయగిరి నియోజకవర్గం సురేష్ సోదరులు కాకర్ల సునీల్ ఆధ్వర్యంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెల్లూరు ఎన్డీఏ ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఉదయగిరి నియోజకవర్గ అభ్యర్థి కాకర్ల సురేష్ చేస్తున్న సేవలకు ఆకర్షితులమై టిడిపి పార్టీలో చేరామన్నారు. ఏపీ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు అయితేనే నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు వస్తాయన్నారు. వైసిపిఉప సర్పంచ్ పి మాధవ సారధ్యంలో ఎం అంజయ్య పి చెన్నయ్య తేలపోలు రమణయ్య పసుపులేటి నరసింహ, నాగభూషణం తదితరులు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు తేలపోలు రమేష్, పి మాధవ, రవి, మహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. జలడకి మండల పార్టీ అధ్యక్షులు పులిగుంట మధుమోహన్ రెడ్డి, చిట్టా బత్తిన మస్తాన్ రెడ్డి, కరియావుల అప్పలనాయుడు లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

బిజెపి ఎంపి అభ్యర్థి ప్రచారంలో కుటుంబసభ్యులు

విశాలాంధ్ర - రాపూరు : రాపూరులో గురువారం ఎన్డిఎ ఉమ్మడి కూటమి లో తిరుపతి పార్లమెంట్ బిజెపి అ భ్యర్థిగా వరప్రసాద్ ను గేలిపించాల ని వరప్రసాద్ బార్యా కోళ్ళరి లక్ష్మీ కుటుంబ సభ్యులు మండల బిజెపి అధ్యక్షులు దూడల పెంచలయ్య,జిల్లా అది కార ప్రతినిధి జయసింహ,ఆదిరెడ్డి, ప్రతాప్ రెడ్డి,కృపావతి, బిజెపి కార్య కర్తలు,టిడిపి నాయకులు,జనసేన నాయకులు ప్రచారంలో పాల్గొన్నారు.

నేడు గుడ్లూరు రానున్న నందమూరి బాలకృష్ణ రాక

విశాలాంధ్ర-గుడ్లూరు : హిందూపురం శాసన సభ్యులు నట సింహం నందమూరి బాలకృష్ణ శుక్రవారం సాయంత్రం గుడ్లూరు రానున్న నేపథ్యంలో తెలుగుదేశం నేత వల్లేటి మాలకొండయ్య సమావేశం ఏర్పాట్లు చేశారు. జిసిబితో సమావేశం ప్రాంతాన్ని చదును చేసి ట్రాక్టర్లతో గ్రావెల్ తోలి అన్నీ ఏర్పాట్లు చేశారు. సొంత ఖర్చుతో బాలకృష్ణ రాక సంధర్భంగా అన్నీ పనులు స్వ యంగా పర్యవేక్షణ చేస్తూ కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేస్తున్నారు.ఇటీవల వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పర్యటన సందర్భంగా ఆయనకు గజమాలతో గుడ్లూరు గ్రామ శివార్లలో వల్లేటి మాలకొండయ్య ఘనస్వాగతం పలికారు.అనంతరం తరలివచ్చిన పార్టీ శ్రేణులకు అందరికీ భోజనం వసతిని ఏర్పాటు చేశారు. నేడు బాలకృష్ణ రాక సందర్భంగా ఆయన కార్యక్రమం ఏర్పాటు కోసం స్వయంగా పనులు పర్యవేక్షణ చేశారు. పార్టీ కార్యకర్తలకు తన వంతు ఆర్థిక సాయం చేయడం లో మాలకొం డయ్య ముందుంటారు. తెలుగుదేశం పార్టీ విజయానికి తన వంతు సహాయ సహకారాలు అందజేస్తున్నారు.

కోవూరు అసెంబ్లీకి పెంచలయ్య నామినేషన్ దాఖలు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : కోవూరుస్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన గిరిజవ నేతకల్లూరి చినపెంచలయ్య నెల్లూరు జిల్లాలో ఉన్నటువంటి యానాదులు అదేవిధంగా వివిధ జిల్లాల నుంచి వందలాది మందిగా వచ్చిన యానాదులు అందరూ కలిసి వచ్చి నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది. బజారు సెంటర్ నుంచి కార్యాలయం వరకూభారీర్యాలీనిర్వహించడమైనది అనంతరం పెంచలయ్య నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. సందర్భంగా పెంచలయ్య మాట్లాడుతూ నామినేషన్ దాఖలు కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలుతెలియజేసుకుంటున్నాను.పేద గిరిజన బిడ్డగా మీ ముందుకు వస్తున్నా ఆదరించి గెలిపిస్తే సేవకుడిగా సేవలందిస్థానని పేర్కొన్నారు.

అభ్యర్థులకు ఊరటనిస్తున్న పెద్ద నోట్ల రద్దు

- పెద్ద నోటంటే రూ.500 మాత్రమే
- మద్యం షాపుల ముందు పెరిగిన క్యూ లైన్లు

విశాలాంధ్ర - కొండాపురం : మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు ఈ నెల 18 నుంచి స్వీకరిస్తున్న నామినేషన్ల గడువు నిన్నటితో ముగిసింది. కొందరు అభ్యర్థులు నిరాడంబరంగా నామినేషన్లను సమర్పించారు. ప్రధాన పార్టీల అభ్యర్థులు మాత్రం అభిమానుల కోలాహలం మధ్య సందడిగా నామినేషన్లు వేశారు. నామినేషన్ల ఘట్టం నుంచి ఎన్నికలు ముగిసే వరకు ఎన్నికల్లో ప్రధానంగా చర్చకు వచ్చేవి ప్రధానంగా నగదు, మద్యం. 2014 సాధారణ ఎన్నికల్లో పెద్ద నోటు అంటే రూ.1000 నోటే. 2018 ఎన్నికల్లో పెద్ద నోటు అంటే రూ.2000 నోటు. ఇందుకు కారణం వెయ్యి నోటు రద్దు. ఇప్పుడు రూ.2000 నోటూ పోయింది. జేబులో చెయ్యి పెట్టి నోటు తీస్తే కనిపించే పెద్ద నోటు రూ. 500. లేదంటే రూ. 200 నోటు. ఈసారి ఎన్నికల నోటిఫికేషన్ నుంచి పోలింగ్ తేదీకి ఎక్కువ రోజులు గడువు ఉండడంతో అభ్యర్థులకు ఖర్చులు రెట్టింపు అయ్యాయి. అయితే పెద్ద నోటు రూ. 500 కావడంతో అభ్యర్థులు కొంత ఊరట చెందుతున్నారు. నామినేషన్ల ప్రారంభం నుంచి మద్యం షాపుల ముందు క్యూలు పెరిగిపోయాయి. వేసవి, ఎన్నికల సమయం కావడంతో మద్యం వ్యాపారం జోరందుకుంది.